


# ప్రజాస్ఫూర్తి
PRAJASPOORTHI TELUGU DAILY
తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 07-08-2025 | సంపుటి - 24 | సంచిక - 93 | రూ : 4 | పేజీలు: 8





## సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- సబిత పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు దారుణం అంటూ హరీశ్ ఆగ్రహం
- మహిళా శాసనసభ్యురాలి పట్ల దౌర్జన్యం సిగ్గుచేటని వ్యాఖ్య
- ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామన్న హరీశ్

## ఢిల్లీలో కొత్త పరిపాలనా సౌధం..
# 'కర్తవ్య భవన్'ను ప్రారంభించిన ప్రధాని



- ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్తవ్య భవన్-03'ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఏటా అద్దెల రూపంలో చెల్లిస్తున్న రూ. 1,500 కోట్లు ఆదా అవుతుందని వెల్లడి
- ఒకేచోటకు ఏడు కీలక మంత్రిత్వ శాఖల తరలింపుతో సమన్వయం సులభతరం
- అత్యాధునిక భద్రత, పర్యావరణ హిత ఫీచర్లతో భవనం నిర్మాణం

2లో



## అది బీసీ సభ కాదు...
## గాంధీ కుటుంబ భజన సభ

- ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ సభ గాంధీ కుటుంబ ప్రశంసలకే పరిమితం
- రాజకీయ ఒత్తిడితోనే ఢిల్లీలో రేవంత్ రెడ్డి సభ ఏర్పాటు
- హామీ నిలబెట్టుకోకుండా బీజేపీపై కాంగ్రెస్ నిందలు వేస్తోంది
- ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తాం
- స్థానిక ఎన్నికల ఓటమి భయంతోనే కాంగ్రెస్ డ్రామాలు

కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ సభపై కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తరువాయి 2లో

# దిగి రాకుంటే.. దిగిపోవాల్సిందే

- బీసీ బిల్లులకు తక్షణం ఆమోదం తెలపండి..
- తెలంగాణ పోరాట స్ఫూర్తిని తక్కువ అంచనా వేయొద్దు
- ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల ధర్నాలో.. ప్రధాని మోదీపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారంటూ భారత రాష్ట్ర సమితి , భాజపా నేతలపై ఆరోపణలు
- 'ఎక్స్' వేదికగా ధర్నాకు మద్దతు పలికిన ఖర్గే, రాహుల్, ప్రియాంక
- హాజరై సంఘీభావం తెలిపిన ఇండియా కూటమి ఎంపీలు
- పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు







అమెరికా చర్యలు అన్యాయం..
## ట్రంప్ అదనపు టారిఫ్ లపై కేంద్రం స్పందన

- భారత దిగుమతులపై 25% అదనపు సుంకం విధించిన అమెరికా
- రష్యా నుంచి చమురు కొనుగోలే కారణమన్న ట్రంప్ సర్కార్
- అమెరికా చర్యలు అన్యాయమంటూ భారత్ తీవ్ర స్పందన
- ఇంధన భద్రత కోసమే రష్యా నుంచి దిగుమతులు అని వెల్లడి
- 21 రోజుల్లో అమల్లోకి రానున్న కొత్త టారిఫ్‌లు




## ప్రయాణికుల భద్రతకు పెద్దపీట

- 11,535 రైలు బోగీల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు
- ప్రయాణికుల భద్రత కోసం రైల్వే శాఖ కీలక చర్యలు
- దేశవ్యాప్తంగా 74,000 కోచ్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఇప్పటికే 11,535 కోచ్‌లలో కెమెరాలను అమర్చినట్లు వెల్లడి
- ప్రతి కోచ్‌లో 4, ఇంజిన్‌లో 6 కెమెరాల చొప్పున బిగింపు
- ప్రయాణికుల ప్రైవసీకి ఎలాంటి భంగం ఉండదని మంత్రి హామీ
- రానున్న ఐదేళ్లలో 17,000 నాన్-ఏసీ కోచ్‌ల అదనపు చేర్పు

## ఏపీ మహిళలకు..
# గుడ్ న్యూస్ చెప్పిన సీఎం చంద్రబాబు

### ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

- పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని చంద్రబాబు ఆదేశం
- జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందన్న చంద్రబాబు

రాష్ట్రంలోని మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ నెల 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ పథకం ప్రారంభ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొనాలని ఆదేశించారు. ఉచిత బస్సు కార్యక్రమాన్ని ప్రారంభించకముందే... ఆటో డ్రైవర్లతో మాట్లాడాలని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ తరువాయి 2లో






## యూరియా కొరత తీర్చండి

- పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని పెంచండి
- కేంద్ర మంత్రులు జేపీనడ్డా, నిర్మలాసీతారామన్‌లకు రాష్ట్ర మంత్రి తుమ్మల వినతి

తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఇద్దరు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. యూరియా కొరత తీర్చాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రి జేపీనడ్డా, పామాయిల్‌పై తరువాయి 2లో

## అది బీసీ సభ కాదు...
# గాంధీ కుటుంబ భజన సభ

(మొదటి పేజీ తరువాయి)

అది బీసీల ప్రయోజనాల కోసం పెట్టిన సభలా కాకుండా, గాంధీ కుటుంబాన్ని పొగడటానికే పరిమితమైందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణలో అంతర్గత రాజకీయ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు, అధిష్ఠానం అనుగ్రహం పొందడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 31 నిమిషాల ప్రసంగంలో దాదాపు సగం సమయం కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ప్రశంసించడానికే కేటాయించారు. దీన్ని బట్టే ఈ సభ అసలు ఉద్దేశం ఏమిటో అర్థమవుతోంది" అని అన్నారు. బీసీల సాధికారతపై కాంగ్రెస్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీసీ సమాజం గ్రహించిందని, అందుకే ఇలాంటి నాటకాలకు తెరలేపారని విమర్శించారు. తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ హామీని నిలబెట్టుకోకుండా, చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బీజేపీపై నిందలు వేసి తప్పించుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. మత ప్రాతిపదికన, ముఖ్యంగా ముస్లింలను కలుపుకొని ఇచ్చే బీసీ రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోదని ఆయన తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందనే భయంతోనే, రిజర్వేషన్ల అంశాన్ని సాకుగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పగటి కలలు కంటోందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సుస్థిర పాలన కొనసాగుతోందని అన్నారు. రాబోయే 30 ఏళ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారం గురించి ఆలోచించడం మానేయాలని ఆయన సూచించారు.

## ప్రయాణికుల భద్రతకు పెద్దపీట...
# 11,535 రైలు బోగీల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు



భారతీయ రైల్వేలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 74,000 రైల్వే కోచ్‌లతో పాటు 15,000 లోకోమోటివ్‌లలో (ఇంజిన్లు) సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఇప్పటికే వివిధ రైల్వే జోన్ల పరిధిలో 11,535 కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పూర్తయిందని మంత్రి వివరించారు. భవిష్యత్తులో ప్రతి కోచ్‌లోని రెండు ప్రవేశ మార్గాల వద్ద రెండేసి చొప్పున మొత్తం నాలుగు కెమెరాలను బిగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రతి రైలు ఇంజిన్‌లో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఇంజిన్‌కు ముందు, వెనుక, ఇరువైపులా ఒక్కో కెమెరాతో పాటు రెండు క్యాబిన్‌లలో ఒక్కో కెమెరా ఉంటుందని పేర్కొన్నారు. వీటితో పాటు రెండు డెస్క్‌మౌంటెడ్ మైక్రోఫోన్‌లు కూడా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కెమెరాలన్నీ ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్‌టీక్యూసీ సర్టిఫికేషన్‌తో పాటు ఆర్‌డీఎస్‌ఓ నిర్దేశాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న రైళ్లలో కూడా ఈ కెమెరాలు స్పష్టమైన ఫుటేజ్‌ను అందిస్తాయని ఆయన చెప్పారు. కోచ్‌లలోని డోర్ల వద్ద ఉండే ఉమ్మడి ప్రదేశాల్లో మాత్రమే కెమెరాలను అమర్చడం వల్ల ప్రయాణికుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని మంత్రి భరోసా ఇచ్చారు. రైళ్లలో అసాంఘిక కార్యకలాపాలు, విధ్వంసం, దొంగతనాలను అరికట్టడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని అశ్విని వైష్ణవ్ అన్నారు. నేరాల దర్యాప్తులో కూడా ఈ ఫుటేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సాంకేతికతను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తున్నామని, భవిష్యత్తులో రియల్ టైమ్ మానిటరింగ్, ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత వ్యవస్థలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. మరో ప్రశ్నకు సమాధానంగా, తక్కువ, మధ్యతరగతి ఆదాయ వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు రానున్న ఐదేళ్లలో 17,000 నాన్‌ఏసీ (జనరల్/స్లీపర్) కోచ్‌లను అందుబాటులోకి తేనున్నట్లు మంత్రి ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరంలోనే (202425) సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో 1,250 జనరల్ కోచ్‌లను అదనంగా చేర్చినట్లు ఆయన గుర్తుచేశారు.

# సబితా ఇంద్రారెడ్డికి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి: హరీశ్ రావు

మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. సాక్షాత్తు ఒక మంత్రి సమక్షంలో సబితపై కాంగ్రెస్ నేతలు గూండాల మాదిరి వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంటే... పోలీసులు వారితో కలిసి సబితపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని అన్నారు. సబిత పట్ల అమర్యాదగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రౌడీ మూకల దాడులకు బీఆర్‌ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.

# అమెరికా చర్యలు అన్యాయం... ట్రంప్ అదనపు టారిఫ్ లపై కేంద్రం స్పందన

భారత్‌తో వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా మరోసారి కఠినంగా వ్యవహరించింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడాన్ని కారణంగా చూపుతూ, ఇక్కడి నుంచి వచ్చే దిగుమతులపై ఏకంగా 25 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన బుధవారం నాడు ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ చర్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, అన్యాయమని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. "అమెరికా చర్యలు అన్యాయమైనవి, అహేతుకమైనవి. దేశ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలనూ భారత్ తీసుకుంటుంది" అని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు దిగుమతులపై తమ వైఖరిని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశామని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. "140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగానే మా దిగుమతులు ఉంటాయి. అనేక ఇతర దేశాలు కూడా వారి జాతీయ ప్రయోజనాల కోసం ఇదే పనిచేస్తున్నప్పుడు, భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దురదృష్టకరం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై చర్యల నేపథ్యంలో రష్యాపై విధించిన ఆంక్షలను మరింత బలోపేతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ తన ఉత్తర్వులో పేర్కొన్నారు. భారత్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడం తమ జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి ముప్పుగా పరిగణిస్తున్నట్లు అమెరికా స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుపై సంతకం చేసిన 21 రోజుల తర్వాత అమెరికాలోకి ప్రవేశించే అన్ని అర్హత కలిగిన భారతీయ వస్తువులపై ఈ కొత్త 25 శాతం సుంకం వర్తిస్తుంది. అయితే, గడువుకు ముందే రవాణాలో ఉండి, సెప్టెంబర్ 17 లోపు క్లియరెన్స్ పొందిన సరుకులకు మినహాయింపు ఉంటుందని ఉత్తర్వులో తెలిపారు.

## ఢిల్లీలో కొత్త పరిపాలనా సౌధం..
# 'కర్తవ్య భవన్'ను ప్రారంభించిన ప్రధాని మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో పరిపాలనా సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. చెల్లాచెదురుగా ఉన్న మంత్రిత్వ శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ, సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 'కర్తవ్య భవన్03'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కొత్త సమీకృత పరిపాలనా సముదాయం వల్ల ప్రభుత్వానికి ఏటా అద్దెల రూపంలో ఖర్చయ్యే రూ. 1,500 కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని స్పష్టం చేశారు.

*** అద్దె భవనాలకు స్వస్తి.. పెరగనున్న సామర్థ్యం**

ప్రస్తుతం ఢిల్లీలో పలు కీలక మంత్రిత్వ శాఖలు దశాబ్దాల క్రితం నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ వంటి పాత భవనాల్లో, మరికొన్ని అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "వివిధ కార్యాలయాలు చెల్లాచెదురుగా ఉండటంతో దాదాపు 8,000 నుంచి 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనుల నిమిత్తం రోజూ ప్రయాణించాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్ రద్దీకి, ఇంధన ఖర్చులకు కారణమవడమే కాకుండా, పని సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తోంది. కర్తవ్య భవన్ నిర్మాణంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది" అని ప్రధాని వివరించారు. ఈ కొత్త భవనం ప్రజానుకూలం, పర్యావరణ అనుకూలం అని ఆయన అభివర్ణించారు.

**ఒకేచోట ఏడు కీలక మంత్రిత్వ శాఖలు**

కర్తవ్య పథ్‌లో నిర్మించిన ఈ భవనంతో పాలనలో వేగం, మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సుమారు 1.5 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో, రెండు బేస్‌మెంట్లు, ఏడు అంతస్తులతో (గ్రౌండ్ + 6) ఈ భవనాన్ని నిర్మించారు. ఇందులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్‌ఎంఈ, సిబ్బంది శిక్షణ (DoPT), పెట్రోలియం సహజ వాయువు, ప్రధాన శాస్త్రీయ సలహాదారు (PSA) కార్యాలయాలు కొలువుదీరనున్నాయి.

**అత్యాధునిక, పర్యావరణ హిత నిర్మాణం**

కర్తవ్య భవన్ నిర్మాణంలో అత్యాధునిక టెక్నాలజీతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారు.
సాధారణ భవనాలతో పోలిస్తే 30 శాతం తక్కువ విద్యుత్‌ను వినియోగించేలా డిజైన్ చేశారు.
భవనం లోపల ఉష్ణోగ్రతను నియంత్రించి, బయటి శబ్దాలను తగ్గించేందుకు డబుల్ గ్లేజ్డ్ ఫ్యాసేడ్ విండోలను అమర్చారు.

*** ఆక్యుపెన్సీ సెన్సర్లతో కూడిన ఎల్ఈడీ లైటింగ్, విద్యుత్ ఆదా చేసే స్మార్ట్ లిఫ్టులు ఏర్పాటు చేశారు.**

భవనం పైకప్పుపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఏటా 5.34 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.
జీరో డిశ్చార్జ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అనుసరిస్తున్నారు. వ్యర్థ జలాలను శుద్ధి చేసి తిరిగి వినియోగిస్తారు. నిర్మాణంలో కూడా రీసైకిల్ చేసిన వ్యర్థాలను వాడారు.
ఐడీ కార్డు ఆధారిత ప్రవేశాలు, ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రానిక్ నిఘా, సెంట్రలైజ్డ్ కమాండ్ సిస్టమ్‌తో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**ఇవి పాలనా దేవాలయాలు: ప్రధాని మోదీ**

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. ఆగస్టు నెల విప్లవాల మాసమని అన్నారు. "గత కొన్నేళ్లుగా రాజధానిలో నిర్మించిన నూతన పార్లమెంట్ భవనం, భారత్ మండపం, జాతీయ యుద్ధ స్మారకం, యశోభూమి కన్వెన్షన్ సెంటర్ల సరసన ఇప్పుడు కర్తవ్య భవన్ కూడా చేరింది. ఇవి సాధారణ కట్టడాలు కావు, వికసిత భారత్ భవిష్యత్తును తీర్చిదిద్దే పాలనా దేవాలయాలు" అని ఆయన పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పాతకాలపు పనివిధానాలు సరిపోవని, అందుకే ఈ పరివర్తన అత్యవసరమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# దిగి రాకుంటే.. దిగిపోవాల్సిందే..

ఢిల్లీ: ''మోదీ... మేం గుజరాత్ నుంచి గుంట భూమి కూడా అడగలేదు. మా గడ్డమీద.. మా బలహీనవర్గాల సోదరులకు 42% రిజర్వేషన్లు ఇచ్చుకుంటామంటే గుజరాత్ వాళ్లకు కడుపుమంట ఎందుకు?'' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీని ప్రశ్నించారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై అసెంబ్లీలో చేసిన బిల్లులు, ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో నిర్వహించిన భారీ ధర్నాలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 'తెలంగాణలో 4 కోట్ల ప్రజల అభీష్టం మేరకు శాసనసభలో ఆమోదించి బలహీనవర్గాలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశాం. మా ఆలోచనలు, మా బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకెవరిచ్చారు? మీకున్నవి రెండే మార్గాలు. 42% రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదించడం.. లేదంటే ప్రధానమంత్రి గద్దె నుంచి దిగిపోవడం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. లేకుంటే దీని కోసం ఇక తాము ఢిల్లీకి రాబోమని, మోదీ గల్లీకి వచ్చినప్పుడు.. అక్కడే నిలదీస్తామని హెచ్చరించారు. తెలంగాణ శక్తి, ప్రజల పోరాట స్ఫూర్తిని తక్కువ అంచనా వేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమానికి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ వస్తారని ప్రకటించినా.. వేరే కార్యక్రమాల వల్ల వారు హాజరు కాలేదు. వారితోపాటు, ప్రియాంకాగాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించి మద్దతు పలికారు. వివిధ రాష్ట్రాల కాంగ్రెస్ ఎంపీలు, ఇండియా కూటమి భాగస్వాములైన ఎస్పీ, ఎన్సీపీ (శరద్‌పవార్), డీఎంకే, వామపక్షాల ఎంపీలు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ నుంచి మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నాయకులంతా ఈ ధర్నాకు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నేపథ్యాన్ని సీఎం తన ప్రసంగంలో వివరించారు.

*** నాలుగు నెలలైనా బిల్లులను ఆమోదించలేదు**

''బీసీలకు 42% రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులతోపాటు, గత ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీ రిజర్వేషన్లను 50%కి పరిమితం చేస్తూ తీసుకొచ్చిన చట్టాన్ని మేం రద్దు చేస్తూ ఆర్డినెన్స్‌లు జారీ చేశాం. వాటిని రాష్ట్ర గవర్నర్ ద్వారా రాష్ట్రపతి ఆమోదం కోసం పంపాం. కానీ నాలుగు నెలలైనా ఆమోదం లభించలేదు. ప్రధాని మోదీ, భాజపా వాటిని అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తుంటే గల్లీలో చూస్తూ ఉండలేక ఢిల్లీలోనే తేల్చుకుందామని వచ్చాం. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలకు చెందిన 100 మందికి పైగా ఎంపీలు సంఘీభావం ప్రకటించారు. ఇండియా కూటమి ప్రతినిధులు వచ్చి మద్దతు పలికారు. దీనిపై పార్లమెంటులో మోదీని నిలదీస్తామని భరోసా ఇచ్చారు. మోదీ లేకపోతే వచ్చే ఎన్నికల్లో భాజపాకు 150కి మించి సీట్లు రావని ఆ పార్టీ ఎంపీ నిశికాంత్ దూబె అన్నారు. నేను చెబుతున్నా.. మోదీ ఉన్నా.. భాజపాకు 150కి మించి ఒక్క సీటు కూడా రానివ్వం. మోదీని గద్దె దించి.. వాజ్‌పేయీ, మోహన్ భాగవత్‌లకు చేతకాని పనిని మా నాయకుడు రాహుల్‌గాంధీ చేసి చూపుతారు.

*** 300 మంది సీఎంలకు రాని అవకాశం నాకు దక్కింది**

రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర సమయంలో మారుమూల పల్లెల్లో ప్రజల ఆలోచనలు తెలుసుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, కులగణన చేస్తామని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే మా ప్రభుత్వం ఆ రెండింటినీ అమలు చేసింది. 70 ఏళ్లలో దేశంలోని వివిధ రాష్ట్రాలను పాలించిన సుమారు 300 మందికి పైగా సీఎంలు చేయని సాహసం తెలంగాణలో మా మంత్రివర్గ సహచరులు చేసి చూపించారు. నిన్న విపక్ష నాయకుడొకరు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి జంతర్‌మంతర్‌లో డ్రామా చేస్తున్నాడన్నారు. బలహీనవర్గాల దీక్ష వారికి ఓ డ్రామాలా కనిపిస్తోందా? బీసీ రిజర్వేషన్లపై వారికే స్పష్టత లేదు. దానిపై ఆ కుటుంబంలో ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఓబీసీ రిజర్వేషన్లు పెంచడానికి రాహుల్‌గాంధీ కంకణబద్ధుడయ్యారు. ఈ విషయంలో ఆయన మాట మాకు శిలాశాసనం. దాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత నాది, నా మంత్రివర్గ సహచరులది. దానికి ఎదురొచ్చేవారికి బుద్ధి చెబుతాం'' అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సాగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 12.20 నుంచి సాయంత్రం ముగిసేంతవరకూ ధర్నాలో కూర్చున్నారు. రైళ్లు, విమానాల్లో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులతో వేదిక ప్రాంగణం సందడిగా కనిపించింది.

# యూరియా కొరత తీర్చండి..

(మొదటి పేజీ తరువాయి)

సుంకాలను 44%కి పెంచి దేశీయ రైతులను ఆదుకోవాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌లను అభ్యర్థించారు. ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న అనంతరం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో.. ఆయన కేంద్రమంత్రులను వేర్వేరుగా కలిసి వీటిపై వినతిపత్రాలు సమర్పించారు. 'ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయి. ఆగస్టు నెలకు కేంద్రం 1.70 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించింది. దాన్ని తక్షణమే సరఫరా చేయాలి. లేదంటే రైతులు ఇబ్బంది పడే ప్రమాదం ఉంది. ఏప్రిల్ నుంచి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్‌టన్నుల కొరత ఏర్పడింది. ఆ వాటానుకూడా ఆగస్టు నెల కోటాతోపాటు సరఫరా చేయాలి' అని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి నడ్డాను కోరారు. దేశీయంగా ఆయిల్‌పామ్ సాగుచేసే రైతులను ఆదుకోవడానికి విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే ముడిపామాయిల్‌పై సుంకాన్ని 44%కి పెంచాలని ఆయన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరారు. ఇప్పటివరకు ఉన్న దిగుమతి సుంకాన్ని 27.5% నుంచి 16.5%కి తగ్గించడంవల్ల ఆయిల్‌పామ్ గెలల ధరలు తగ్గి దేశీయంగా ఈ పంట సాగు ప్రోత్సాహానికి అడ్డంకిగా మారినట్లు మంత్రి తుమ్మల కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ దృష్టికి తీసుకెళ్లారు.

# రక్తదానం అనగానే నేను గుర్తుకు రావడం పూర్వజన్మ సుకృతం: చిరంజీవి

*** రాజకీయాలకు దూరంగా ఉంటున్నానన్న మెగాస్టార్**

*** సోషల్ మీడియాలో విమర్శలకు తాను చేసిన మంచి పనులే జవాబని వ్యాఖ్య**

*** తనలాగా మంచి చేసే తమ్ముళ్లకు సాయంగా ఉంటానని హామీ**




''రక్తదానం అనగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ సుకృతం'' అని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో మాట్లాడుతూ చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో తేజ సజ్జాతో కలిసి చిరంజీవి పాల్గొన్నారు. రక్తదానం గొప్పతనాన్ని వివరిస్తూ ఓ జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివాకే బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని గుర్తుచేసుకున్నారు. ఆ జర్నలిస్ట్ కు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంపుకు హాజరైన వారికి, రక్తదానం చేసిన వారికి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు దూరంగా ఉంటున్నా.. కొంతకాలంగా తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. అయితే, ఇటీవల ఓ రాజకీయ నాయకుడు తనను అకారణంగా దూషించారని చెప్పారు. ఆ తర్వాత సదరు నాయకుడు ఓ ప్రాంతానికి వెళితే.. అక్కడ ఓ మహిళ ఆయనకు ఎదురు తిరిగిందని చెప్పారు. చిరంజీవిని ఎందుకు దూషించావంటూ ఆయనను నిలదీసింది. ఈ సందర్భంగా సదరు మహిళ భావోద్వేగానికి గురైందని చిరంజీవి తెలిపారు. ఆ వీడియో తనదాకా రావడంతో సదరు మహిళ ఎవరు.. ఎందుకు అంతగా భావోద్వేగానికి గురైందని ఆరా తీసినట్టు పేర్కొన్నారు. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని, అందుకే తానంటే ఆమెకు గౌరవమని తెలిసిందని, ఆమె మాటలు విన్నాక తన హృదయం ఉప్పొంగిందని చిరంజీవి తెలిపారు.

**సోషల్ మీడియాలో ట్రోల్స్ పై..**

సోషల్ మీడియాలో విమర్శలపై ఎందుకు స్పందించరంటూ చాలామంది తనను అడుగుతుంటారని చిరంజీవి చెప్పారు. ఆ విమర్శలు, ట్రోల్స్ పై తాను స్పందించాల్సిన అవసరం లేదని, తాను చేసిన మంచి పనులే మాట్లాడతాయని వివరించారు. 'నేను చేసిన మంచి పనులు, నా అభిమానుల ప్రేమానురాగాలే నాకు రక్షణ కవచాలు' అని అన్నారు. ''మనల్ని ఎవరైనా మాటలంటే మనం చేసిన మంచే సమాధానం చెబుతుంది. అందుకే నేను ఎప్పుడూ దేనికీ స్పందించను. నాలాగా మంచి చేసే నా తమ్ముళ్లకు సాయంగా ఉంటాను. ఇతర దేశాల్లో ఉన్న అభిమానులు కూడా నా మాటను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానం చేస్తున్నారు.

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు , గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను , ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు , పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం , చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కిందకూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



జిన్నారం(గుమ్మడిదల),ప్రజాస్ఫూర్తి 06: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గుమ్మడిదలలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం పోరాడిన మహానేత ప్రొఫెసర్ జయశంకర్ అని అతని సేవలు చిరస్మరణీయమైనవని అన్నారు.ఈ తరం ఆయన త్యాగాలను గుర్తుంచుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు యూనిఫామ్ బ్యాగ్స్ బుక్స్ పంపిణీ



జిన్నారం,ప్రజాస్ఫూర్తి 06: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ప్రభుత్వ పాఠశాలలో హెట్రో డ్రగ్స్ సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులకు హెట్రో ప్రతినిధులు భాస్కర్ రెడ్డి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాయకులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం బ్యాక్ బుక్స్ మెటీరియల్స్ పంపిణీ చేశారు. మెట్రో ప్రతినిధి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థిని విద్యార్థులకు మా యాజమాన్యం తరపున ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మెట్రో యాజమాన్య సిబ్బంది భాస్కర్ రెడ్డి,భరత్, కాంగ్రెస్ నాయకుడు ఎనగండ్ల నరేందర్, స్థానిక నాయకులు పల్నాటి భాస్కర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మండపం పూజా కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ రాజశేఖర్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, నిజాంపేట్ :కొన్నిరోజుల్లో వినాయక చవితి రానున్న సందర్భంగా బుధవారం బాచుపల్లిలో ఒకటవ డివిజన్ క్రాంతినగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల మండపం పూజ కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ ఎన్ఎంసీ ఉపాధ్యక్షులు. వై. రాజి రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వర రావు, రాఘవేంద్ర రెడ్డి, బుగ్గారెడ్డి, శ్రీధర్, రాజసుర, నవీన్, ప్రభాకర్, వంశీ, నరేశ్, హరిబాబు, సురేష్, చైతన్య , కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతున్నామంటూ...
## ఆన్‌లైన్ మోసానికి పాల్పడ్డ నిందితుడు అరెస్ట్

- **ఆసుపత్రి ఖర్చుల రీఫండ్ అంటూ నిందుతుడి మోసాలు.**
- **తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్‌సిఆర్‌పి పోర్టల్ 79 పిటిషన్లలో సుమారుగా 15 లక్షల మోసాలు**
- **నిందుతున్ని హైదరాబాద్‌లో పట్టుకున్న జిల్లా సైబర్ టీమ్**
- **వివరాలు వెల్లడిరచిన సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతున్నామంటూ... ఆన్‌లైన్ మోసానికి పాల్పడ్డ నిందితుడిని జిల్లా సైబర్ టీమ్ అరెస్ట్ చేసింది. సిరిసిల్లలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి అరెస్ట్ వివరాలు వెల్లడిరచారు. మోసాలకు పాల్పడుతున్న కడప జిల్లా జమ్మలమడుగుకు చెందిన ముల్లుంటి సలీం మాలిక్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సలీం మాలిక్ ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతున్నాం అంటూ బాధితులకు కాల్స్ చేస్తూ ఆసుపత్రి ఖర్చులు రీఫండ్ చేస్తామని చెప్పి వారికి ఒక లింక్ పంపించాడని తెలిపారు. ఆ లింకు ఓపెన్ చేసి యుపిఐ పిన్ ఎంటర్ చేస్తే మీకు మీ యొక్క ఆరోగ్యశ్రీలో ఖర్చయిన డబ్బులు తిరిగి మీ అకౌంట్లో క్రెడిట్ అవుతాయని చెప్పగా బాధితులు నమ్మి ఆ లింక్ క్లిక్ చేసి లింక్‌లో యుపిఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా డబ్బులు కొల్పోయారని తెలిపారు. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ముస్తాబాద్ మండలంలో ఒక బాధితుడు, అలాగే వేములవాడ టౌన్ పరిధిలో ఒక బాధితుడికి నేరస్థుడు సలీం మాలిక్ కాల్ చేసి ఆరోగ్య శ్రీ డబ్బులు రిఫండ్ చేస్తానని చెప్పగా, బాధితులు నమ్మి యుపిఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా ముస్తాబాద్ అతను 46 వేల రూపాయలు, 1,000 రూపాయలు నష్టపోవడం జరిగిందని, దీంట్లో భాగంగా రాజన్న సిరిసిల్ల ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ముస్తాబాద్ ఎస్ఐ గణేష్, సైబర్ టీం ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బంది కిట్టు గంగారెడ్డి, ముస్తాబాద్ కానిస్టేబుల్ ఖాసీం టీమ్‌గా ఏర్పడి సాంకేతికత ఆధారంగా హైదరాబాద్‌లో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందుతుడు సలీం మాలిక్‌పైన రెండు తెలుగు రాష్ట్రాలలో 79 పిటిషన్‌లలో సుమారుగా 15 లక్షల వరకు మోసాలకు పాల్పడటం జరిగిందని తెలిపారు. దీంతో అతన్ని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.



## సింగరేణి కాంట్రాక్టు
## కార్మిక సంఘం సిఐటియు పోరాట ఫలితమే

- **సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు ఏఎస్ఐ అమలుకు చర్యలు చేపట్టే విధంగా నేడు జరిగిన అవగాహన సదస్సులో సింగరేణి జిఎం కవిత నాయుడు ప్రకటించడం హర్షించదగ్గ విషయమని సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు ఒక ప్రకటనలో తెలిపారు. గత పది సంవత్సరాల నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేపట్టామని అనంతరం కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కూడా కృషి చేసిందని ఆయన తెలిపారు కార్మికుల పోరాట ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల పోరాట ఫలితంగానే ఈఎస్ఐ ఏర్పాటు కాబోతుందని ఆయన అన్నారు ఈఎస్ఐ ఏర్పాటు విషయంలో సిఎండండి బలరాం నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాటు విషయంలో మరింత వేగవంతం అయ్యేవిధంగా పనులు ప్రారంభించాలని బి మధు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఇప్పటికైనా సత్వారమే ఈఎస్ఐ పనులు ప్రారంభించాలని కాలయాపన చేయకుండా కార్మికుల శ్రమను గుర్తించి వెంటనే వారికి న్యాయం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల తరపున బి మధు కోరారు.

అనుబంధం:

- **అవగాహన సదస్సులో జిఎం పర్సనల్ కవిత నాయుడు వెల్లడి**



సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ కార్మికులకు సంస్థ సీ అండ్ ఎండి ఆదేశానుసారం ఈఎస్ఐ అమలకు తక్షణమే చర్యలు చేపట్టాలని,దీనిపై కాంట్రాక్టర్లు,అధికారులు, కార్మికులు అవగాహన చేసుకుని తక్షణమే సభ్యులుగా నమోదు చేసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం కవిత నాయుడు తెలిపారు.ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి డిసెంబర్ వరకు ఈఎస్ఐ వారు ప్రత్యేకంగా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సింగరేణిలో ఈఎస్ఐ లో నమోదు కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్టు తెలిపారు.బుధవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో కవిత నాయుడు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 1948 ఈఎస్ఐ ఆక్ట్ ప్రకారం 21,000/ లోపు వేతనం పొందుతున్న వారు దీనిలో అర్హులని తెలిపారు. సింగరేణిలో ఈఎస్ఐ ప్రారంభం సందర్భంగా ముందుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద కొత్తగూడెం కార్పొరేటు, మరియు కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ జనరల్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు,ఏజీఎం పర్సనల్ అజయ్ కుమార్ మరియు ఈఎస్ఐ కి సంబంధించిన వరంగల్ హైదరాబాద్ రీజినల్ అధికారులు సాయి,కిరణ్ లు పాల్గొని ప్రసంగించారు.దీనివల్ల కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ కార్మికుల కు,వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు , ప్రమాద నష్టపరిహారం, హెల్త్ ఇన్సూరెన్స్ అనేక రకాల సంక్షేమ సౌకర్యాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేటు,కొత్తగూడెం ఏరియా,సత్తుపల్లి కీ సంబంధించిన కాంట్రాక్టర్స్, ఆల్ డిపార్ట్మెంట్స్ హెచ్ఓడి లు మరియు యూనియన్ లీడర్స్ పాల్గొన్నారు. సంబంధిత అధికారులకు సీఐటీయూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్,అభినందనలు తెలిపారు.

## ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటిన నైనిక రజువా



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో బుధవారం "ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమం స్ఫూర్తితో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రకృతి హరిత దీక్షపరురాలు నైనిక రజువా తన పుట్టినరోజు పురస్కరించుకుని, తల్లి ఝాన్సీ రాణి , పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి సపోటా మొక్కలు నాటారు. ఈ మొక్కను తల్లి పేరుతో నాటడం ద్వారా అమ్మ ప్రేమకు ఒక గుర్తుగా నిలిచే విధంగా ప్రయత్నించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి. 'ఒక వ్యక్తి – ఒక మొక్క' అనే నినాదాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల పేరుతో ఒక మొక్కను నాటితే, అది ప్రకృతికి చేసిన గొప్ప సేవ అవుతుంది" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమంజరి,మాధవి, కల్పన లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సదాస్మరణీయుడు

**ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్**





ప్రజాస్ఫూర్తి, ఇల్లందు : తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో వారికి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

## తల్లి పాల యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పది

- **మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి**



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : తల్లి పాల యొక్క ప్రాముఖ్యత చాలా గొప్పదని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అన్నారు. బముధవారం బ్రెస్ట్ ఫీడింగ్ డే సందర్భంగా సుభాష్నగర్ డివిజన్ సూరారం కాలనీలోని సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ కరస్పాండెంట్ దాక్షాయిని ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రెస్ట్ ఫీడింగ్ డే దినోత్సవాన్ని పురష్కరించుకొని తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తల్లి పాలు శిశువులకు సంపూర్ణ పోషకాహారమన్నారు. తల్లి పాలు శిశువు యొక్క రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధులనుండి రక్షిస్తుంది. ఇది తల్లి ,బిడ్డ మధ్య బంధాన్ని ఏర్పరచడంలో కూడా సహాయపడుతుంది అని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి డాక్టర్ సేహనాజ్, కాలేజ్ నర్సులు, టీచింగ్ స్టాఫ్ , విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలి

* **కనీస వేతనం 26,000 అమలు చేయాలి.**
* **సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్.**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . నేడు జరిగిన ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మహాసభలో భూక్యా రమేష్ పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఏదైనా రోగం వస్తే ప్రభుత్వం ఆస్పత్రులలో వైద్యం కోసం వచ్చే ప్రజలకు అమ్మలాగా అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని ఆయన అన్నారు. వారు పని చేసే ఆసుపత్రుల్లో సరైనటువంటి సానిటైజేషన్ సామాన్లు అందుబాటులో ఉండటం లేదని, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయడం లేదని కనీస వేతనం అమలు చేయడం లేదని , అన్నారు . పెరిగిన నిత్యావసర ధరలను తట్టుకోలేని పరిస్థితిలో కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని, చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని ఎలా పోషిస్తానని ఆయన అన్నారు. పెరిగిన ధరలు కనుగొనంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు 11 వేల రూపాయలు మాత్రమే వేతనం ఇస్తున్నారని ఈ వేతనం కూడా రెండు నెలలకోసారి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆసుపత్రు వస్తున్న రోగులకు వైద్య బృందానికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కనీస వేతనం 26,000 అమలు కోసం ఐక్యంగా ఉద్యమించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, జున్ను మాల నగేష్, ఆది, అనిల్, సుగుణ, గంగ, హైమ, భాగ్య, సత్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి

ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: ఇల్లందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమ రథసారథి టిఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత... జీవితాంతం స్వరాష్ట్ర సాధన కోసం తపించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఇదే మా నమస్సుమాంజలి. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, ఇల్లందు టౌన్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి, టిజిబీకెఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, ఇల్లందు టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, వసంతు, శ్యామల రవితేజ, యండి. జబ్బర్, గిన్నరపు రాజేష్, ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, పాలడుగు రాజశేఖర్, లలిత్ కుమార్ పాసి, ఇమ్రాన్, పరికిపల్లి రవి, కిషన్ పాసి జనార్ధన్ రెడ్డి, బొపి భాగ్య, బజారు సత్యనారాయణ , రాజ్ కుమార్ రాంలాల్ పాసి. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం షాపూర్నగర్లోని ఉషోదయ చౌరస్తా లో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి స్థానిక నాయకులు సుధాగాని వెంకటేష్ గౌడ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళ్ళలుర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ , మేడి చంద్రశేఖర్, రమేష్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ హత్య కేసు నిందితుల అరెస్ట్



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : ఎల్లమ్మబండలో రౌడీషీటర్ హత్య కేసులో నిందితులను జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. బుధవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలారనగర్ ఏసీపీ నాగేష్ రెడ్డి , సీఐ నర్సింహులు వివరాలను వెల్లడించారు. కర్ణాటకనుంచి వచ్చి ముషీరాబాద్లో నివాసముండే మహబూబ్ (40) స్క్రాపుకాణం నడిపేవాడు. దొంగతనం, హత్యసహా 13కేసుల్లో నిందితుడు. కావడంతో రౌడీషీట్ కొనసాగుతోంది. ఐదేండ్లక్రితం ఎల్లమ్మబండకు చెందిన స్క్రాప్ వ్యాపారి సయ్యద్ఫాజిల్ (48) వద్ద రూ.11 లక్షలు అప్పు తీసుకుని తిరిగి ఇవ్వాలని అడగ్గా చంపుతానని బెదిరించాడు. ఈనేపథ్యంలో అప్పు ఇచ్చిన ఫాజిల్, అతని మేనల్లుడు సయ్యద్ జహంగీర్(23) మహబూబ్ను చంపేందుకు పథకం వేశారు. ఎల్లమ్మబండకు చెందిన ఆటోడ్రైవర్లు షేక్ కరీం(23), షేక్అమీర్(23) సహకారం తీసుకున్నారు. మంగళవారం సాయంత్రం ఎల్లమ్మబండ గుడ్విల్ హోటల్లో టీతాగుతుండగా కత్తులతో పొడిచి చంపారు . నిందితులను రిమాండ్ కు పంపారు. హత్యకు ఉపయోగించిన కత్తులు, ఆటో స్వాధీనం చేసుకున్నారు.




## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా, సామరస్యంగా జరగాలన్నదే లక్ష్యం

* **మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా**

మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి : గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా, సామరస్యంగా జరగాలన్నదే లక్ష్యమని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. రాబోయే గణేష్ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణ కోసం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి , వివిధ శాఖలతో బుధవారం సమన్వయ కమిటీ సమావేశం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి, పోలీసు, రెవెన్యూ, నీటిపారుదల, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ & సివరేజ్ బోర్డ్, ఆర్ అండ్ బి, విద్యుత్, ట్రాఫిక్, ఇతర సంబంధిత శాఖల ఆధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహా గణనాథుని పండుగకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని, నిమర్జన ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేసి ఆధికారులు భక్తులకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. మండపాల వద్ద ప్రతిరోజు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తారని, బ్లాక్ కవర్ల ఏర్పాటు చేస్తామని, చెత్తను స్వచ్ఛ ఆటోలు లకు అందించాలని సూచించారు పోలీసు శాఖకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, మల్కాజిగిరి , నేరేడ్మెట్ పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు.చెట్ల కొమ్మలు కత్తిరించేందుకు ఆర్టికల్చర్ అధికారి ఉమామహేశ్వరి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.మినీ ట్యాంక్ బండ్ పైన నిమర్జన ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని, లక్ష్మణ్ ఈఈ కి సూచించారు.విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను సూచించారు. వైద్య బృందం ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం సిద్ధంగా ఉంటుందన్నారు. మల్కాజిగిరిలో నిమార్జన సమయంలో మద్యపానం లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ , ఎక్సైజ్ శాఖలను కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ , నేరంపేట్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శంకర్ రెడ్డి, అగ్నిమాపక, వైద్య, ఎలక్ట్రికల్, ఆర్టికల్చర్, జలమండలి, ఆర్ అండ్ బి అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి: ఉడత నవీన్, హృత్విక్, కిరణ్, కర్ణం గోపి, చంద్రశేఖర్, మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

- **ఢిల్లీలో కాంగ్రెస్ మహా ధర్నాలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్...**

అందోలు, ప్రజాస్ఫూర్తి: సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బీసీ రిజర్వేషన్లను 42% శాతానికి పెంచుతూ ఆ బిల్లు కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించే దిశగా నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 4న అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును పార్లమెంటు కు పంపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లు, వర్గీకరణ బిల్లులపై చర్చ జరిపి సమూచితంగా 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి, ఈ రిజర్వేషనలలో రాజకీయం గా, విద్యపరంగా, ఉద్యోగ పరమైన అంశాల బిల్లులను అమోధించి రాష్ట్రపతి కి పంపడం జరిగిందన్నారు. వెనుకబాటు తనాన్ని అంచనా వేయాలంటే కులగణన అవసరమని రాహుల్ గాంధీ పిలుపు మేరకు కులగణన జరిపామన్నారు. 1994లో తమిళనాడు ప్రభుత్వం 9వ సెక్షన్ ప్రకారం 69 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీ, ఎస్సీ, ఎస్టీలను కాపాడుకుందన్నారు. రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించే విషయంలో అలసత్వం చూపడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. బీసీ రిజర్వేషన్ లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళులర్పించిన కార్పొరేటర్



మల్కాజ్గిరి, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు మనందరికీ ఆదర్శమని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిన మహా జ్ఞాని, తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ లోని జయశంకర్ విగ్రహానికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయాదవ్, బైరు అనిల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం..

* **కన్సాన్ పల్లిలో తల్లిపాల వారోత్సవాలు...**



అందోలు, ప్రజాస్ఫూర్తి: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలే తాగించాలని అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిడ్డకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డకు అందించవలసిన ముర్రుపాలను, వాటిలో ఉండే పోషకాలను వివరించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డకు, తల్లికి కలిగే లాభాలను చెప్పారు. తల్లి తీసుకోవలసిన ఆహార నియమాలను తెలియజేశారు.తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. అలా పడితేనే బిడ్డ సంపూర్ణ అరోగ్యంతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు.6 నెలల వయస్సు వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తరువాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని అన్నారు.తల్లిపాల వలన బిడ్డ ఆయుష్షును పెంచిన వారవుతారని పేర్కొన్నారు. ముర్రుపాలు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. డబ్బా పాలు వద్దు--- తల్లిపాలేముద్దని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రామకళ, పుష్పలత, సాయమ్మ, రమాదేవి, ఏఎన్ఎం శాంతి, ఆశ వర్కర్లు మాధవి, మమత తో పాటు అంగన్వాడి ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పాల్వంచ బస్టాండ్ మరమ్మత్తులు చేయాలి

* **సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం , పాల్వంచ బస్టాండ్ లు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. కొత్తగూడెం బస్టాండు శిధిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. జిల్లా కేంద్రం బస్ స్టాండ్ అభివృద్ధికి నోచుకోక ప్రయాణికులకు కూడా సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ బిల్డింగు స్థానంలో కొత్త బిల్డింగు నిర్మించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వర్షాకాలం వస్తే బస్టాండు వరి పంట పొలాలను మరిపించే విధంగా నీళ్లు ఆగుతాయని అన్నారు. గతంలో ఇదే బస్టాండ్లో అభివృద్ధి చేయాలనే డిమాండ్ చేస్తూ నాట్లు వేసి సిపిఎం నిరసన తెలియజేసిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రం అయినప్పటి నుండి బస్టాండ్ కి ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆయన ఆరోపించారు. అలాగే పాల్వంచ బస్టాండ్ కూడా సౌకర్యాలు లేక వెలవెలబోతుందని అన్నారు. ప్రయాణికుల రద్దీ ఉన్నప్పటికీ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి పాల్వంచ కొత్తగూడెం బస్టాండ్ అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రయాణికులకు అనుగుణంగా బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే బస్టాండ్లలో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

* **వన్ వాయిస్... వన్ విజన్... యునైటెడ్ బీసీ అనే నినాదంతో జరిగిన మహా ధర్నా:**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : స్వతంత్ర భారతదేశంలో బహుజన వర్గాలకు విద్య,ఉద్యోగం,రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ నాయకత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర చేపట్టిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నాడు.



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా బీసీ కుల,జన గణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిసిందని, కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42



శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద వన్ వాయిస్ వన్ విజన్.యునైటెడ్ బీసీ అనే నినాదంతో రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ పెద్దలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు,కార్పొరేషన్ చైర్మన్ లు, బీసీ సంఘాల నాయకులు, ఇండియా కూటమి ఎంపీ లతో కలిసి చేపట్టిన ధర్నా కార్యక్రమం విజయవంతం అయిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని,బిసి లకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# రీసర్వే అన్ని భూ రికార్డులు జియో ట్యాగింగ్ చేయాలి..

* **రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..**
* **భవిత కేంద్రానికి ప్రత్యేక అవసరాల విద్యార్థులు హాజరయ్యేలా చూడాలి..**
* **ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చూడాలి***
* **జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**
* **అందోల్ ఆర్డిఓ కార్యాలయం, భవిత సెంటర్ల తనిఖీ...**





అందోలు, ప్రజాస్ఫూర్తి: భూముల రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీసర్వే ద్వారా భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయన్నారు. భూముల రిసర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని షాహేద్ నగర్ (గట్టుపల్లి) గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే పైలట్ ప్రాజెక్టు పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానిలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు . భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్డిఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

*** అందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్..**

అందోల్ లోని భవిత కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు . ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న , వైద్య ,విద్య, రవాణా, పునరావాస పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు పట్టికను , ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యసన ప్రగతిని తరచూ మూల్యాంకనం చేయాలన్నారు.

*** ఆచార్య జయశంకర్ కు నివాళ్లు..**

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వష్ట సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శి గా నిలిచారన్నారు. రైతుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు.

*** సాండ్ బజార్ సందర్శన..**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అందోల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంతో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోని అవసరమైన కోట్ల డిమాండ్ కనుగొనండి ఇసుక సరఫరా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)మాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు, ఆందోల్, వట్ పల్లి తహసీల్దార్లు మధుకర్ రెడ్డి, చంద్రశేఖర్, ఎంపీడీవో రాజేష్ కుమార్, ఐఈఆర్ పి అధికారి విజయచారి, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ ఈస్ట్ లోని శ్రీ సంకట విమోచన వీరాంజనేయ ఆలయ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి చక్రవర్తి ట్రెజరర్ వెంకట్రెడ్డి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మయ్య, శంకర్, రామచందర్, రాజ్ కుమార్, ఓబయ్య, గంగాధర్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, ఎల్లా గౌడ్, శంకర్,బాల మల్లేష్, కాలే నాగేష్, బలరాం, నార్లకంటి కుమార్, శ్రీకాంత్, ఉమాపతి, వేణుగోపాల్, సతీష్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధి
## నిరుపేదల పాలిటి పెన్నిధి : బీఆర్ఎస్ నాయకులు

జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పాలిటి పెన్నిధి అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం చింతల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ మరియు కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన దాదాపు 94 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు 33 లక్షల 59 వేల రూపాయల విలువగల చెక్కులను కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతీ ఒక్క నిరుపేదను అదుకుంటూ భరోసా కల్పించే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు జగన్, మహమ్మద్ రషీద రఫీ, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయప్రసాద్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, కొంపల్లి మున్సిపాలిటీ మహిళ అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కుంటా సిద్ది రాములు, కస్తూరి బాలరాజు, కమలాకర్, నరేందర్ రెడ్డి, గౌడ్, సత్తిరెడ్డి, కిషోర్ చారి,శేఖర్ రావు, బస్వరాజు, సుధాకర్, సిద్దిక్, గుబ్బాల, లక్ష్మీనారాయణ, ప్రభాకర్ గుప్తా, మెట్ల శ్రీను, బ్రహ్మానంచారి, మహమ్మద్ అజం, ఓంకార్ రెడ్డి, ఎల్లా గౌడ్, యేసు, సురేందర్ రెడ్డి, తెలంగాణ సాయి, మధుకర్ రెడ్డి, విజయ్, ఇస్మాయిల్, అఖిల్, ముకుందం, మెట్ల శ్రీను, నాగేష్, యాదగిరి గౌడ్, శివ నాయక్, హమీద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

*** కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, నిజాంపేట్ :ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని,బిఆర్ఎస్ పాలనలో విస్మరించిన నియోజకవర్గ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి మండలం రాజీవ్ గాంధీనగర్ లోనూతనంగా సీసీ రోడ్డు డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసాడు.ఈ ప్రాంతంలో డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్థంగా మారడంతో బస్తి వాసులు కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొన్నారు.కొద్ది రోజుల క్రితం కాలనీ వాసులు తమ సమస్యను కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసాడు.తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన హన్మంత్ రెడ్డిని బస్తి వాసులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి,ఎత్తరి నాని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి, తడకండి సాయిరాజ్, ఎర్రోళ్ల విష్ణు,మొహమ్మద్ షకిల్, బొమ్రాజ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# గుబ్బా కోల్డు స్టిరేజీలో అగ్నిప్రమాదం







* **షార్ట్ సర్క్యూట్ కారణం**
* **ఎగిసిపడ్డ మంటలు**
* **స్థానికుల.భయాందోళన**

జిన్నారం (గుమ్మడిదల) ప్రజాస్ఫూర్తి 06: గుమ్మడిదల పీఎస్ పరిధిలోని అన్నారం పరిధిలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. అన్నారం నుండి జిన్నారం వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కనే గల గుబ్బా కోల్డ్ స్టోరేజ్ లో రాత్రి 9గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. మొదట చిన్నగా ప్రారంభమైన మంటలు రాత్రి 10:30 గంటలకు ఒక్కసారిగా భారీగా మంటలు అంటుకున్నాయి. కనీసం గుబ్బా కోల్డ్ స్టోరేజీ కి వెళ్లి సహాయం చేద్దాం అనుకున్నా భారీ మంటల సెగలు దగ్గరకు సైతం వెళ్లలేని స్తితి ఉంది. మంటల సెగ ఒక కిలో మీటర్ దూరంలో ఉన్న అన్నారం, జంగపేట గ్రామాలకు తాకింది. దీంతో ఆయా గ్రామాలలోని ప్రజలు ఒక్కసారిగా బయటకు వచ్చి భయభ్రాంతులకు గురయ్యారు. మంటలు అంటుకున్న విషయాన్ని తెలుసుకున్న గుమ్మడిదల పోలీసులు వెంటనే సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి అందించారు. వెంటనే జీడిమెట్ల, నర్సాపూర్,పఠాన్ చేరు, గడ్డపోతారం ప్రాంతాల నుండి అగ్నిమాపక ట్యాంకర్ లు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకు రావడానికి విశ్వప్రయత్నాలు చేశారు. కానీ రాత్రి 10:30 గంటలు దాటినా ఇంకా అదుపులోనికి రాలేదు. ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.కానీ భారీగా ఆస్తినష్టం జరిగింది.గుబ్బా కోల్డ్ స్టోరేజ్ పూర్తిగా కాళిభుడిదయ్యింది. కానీ కోల్డ్ స్టోరేజీ మంటల పై స్థానికులు అభ్యంతరం తెలిపారు. స్టోరేజీ యాజమాన్యం కావాలనే ఇన్సూరెన్స్ కోసం స్టోరేజీని తగలబెట్టుకున్నారనే అంటున్నారు. కానీ అగ్ని ప్రమాదం ఎందుకు,ఎలా సంభవించింది వివరాలు తెలియాల్సి ఉంది.

## ధూంధాంగా ధర్నా

*** నినాదాలతో హోరెత్తిన జంతర్‌మంతర్**

దిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బుధవారం నిర్వహించిన ధర్నా ధూంధాంగా సాగింది. అమిత్‌షాకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో ఝార్ఖండ్‌లోని కోర్టుకు హాజరు కావడం వల్ల రాహుల్‌గాంధీ, పార్లమెంటు సమావేశాల కారణంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే హాజరు కాకపోవడం మినహా మిగిలిన కార్యక్రమం అంతా అనుకున్నట్లుగానే సాగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాయకుల ప్రసంగాలు, కార్యకర్తల నినాదాలతో జంతర్‌మంతర్ హోరెత్తింది. రిజర్వేషన్ల ఆవశ్యకత, సామాజిక న్యాయం గురించి కళాకారులు ఆలపించిన పాటలు, నృత్యాలతో మొదలైన కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రసంగంతో ముగిసింది. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, విప్‌లు బీర్ల అయిలయ్య, ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ విజయశాంతి, కె.కేశవరావు, వి.హనుమంతరావు, దీపా దాస్‌మున్షీ, జీవన్‌రెడ్డి, అల్కా లాంబా, మధుయాస్కీగౌడ్, బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు మాట్లాడారు. ఇండియా కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు దిగ్విజయ్‌సింగ్, ప్రణతి శిందే, ప్రభా మల్లికార్జున్, గౌరవ్‌గొగోయ్, జ్యోతిమణి, వర్షా ఏక్‌నాథ్ గైక్వాడ్, ప్రొఫెసర్ అంగోమ్చా బిమోల్ అకోయిజామ్, ధర్మేంద్రయాదవ్, నరేష్ ఉత్తమ్‌పటేల్, మహమ్మద్ జావెద్, వి.శివదాసన్, విజయ్‌వసంత్, పప్పూయాదవ్, కొడికునిల్ సురేష్ తదితరులు పాల్గొని మద్దతు పలికారు. ప్రత్యేక రైల్లో వచ్చిన 1350 మంది సహా దాదాపు రెండు వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు అంచనా వేశారు.

# ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా: కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్: ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదు.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే అని విమర్శించారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ ముసుగులో ముస్లింలకు 100శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరవైందని ఎద్దేవా చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేశారా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? చెప్పాలన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో, నామినేటెడ్ పదవులను ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా అన్నారు. ఎంతమంది బీసీలకు ఎంపీ సీట్లు ఇచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నించారు. మీరా.. బీసీల గురించి మాకు నీతులు చెప్పేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీని



ప్రధాని చేసిన ఘనత భాజపాదేనన్నారు. 27 మంది బీసీ కేంద్ర మంత్రులను, అనేక రాష్ట్రాలకు బీసీ సీఎంలను నియమించిన ఘనత భాజపాకే దక్కుతుందన్నారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలనుకుంటున్న కాంగ్రెస్.. యూపీ, బెంగాల్, బిహార్ తరహాలో తెలంగాణలోనూ కనుమరుగవడం తథ్యమని హెచ్చరించారు.

## పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత.. ఆందోళనకారులు అరెస్ట్



హైదరాబాద్: లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన మధ్యాహ్నభోజనపథకం కార్మికులు.. కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. ఐదు నెలల జీతాలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని కార్మికులు ధర్నా నిర్వించారు. జీతాలు, పెండింగ్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై ధర్నాకు దిగడంతో ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది. దీంతో ఆందోళనకారులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈక్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య తోపులాట జరిగి కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన..

## సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ షోకాజ్ నోటీసులు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కు జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పుష్ప2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఇచ్చిన నివేదికపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ అసంతృప్తి వ్యక్తం చేసింది. మృతురాలి కుటుంబానికి రూ.5లక్షలు పరిహారం అందించేలా ఆదేశాలు ఎందుకు




ఇవ్వకూడదో చెప్పాలని ఆదేశించింది. "ప్రీమియర్ షోకి పోలీసుల అనుమతి లేదని రిపోర్టులో తెలిపారు. అనుమతి లేకుంటే నటుడు, అభిమానులు ఎందుకొచ్చారో తెలియట్లేదు. ముందే చర్యలు తీసుకొని ఉంటే తొక్కిసలాట ఘటన జరిగేది కాదు. పూర్తిస్థాయి దర్యాప్తు చేసి 6 వారాల్లోపు మరో నివేదిక అందజేయాలి" అని సీఎస్‌ను ఆదేశించింది. నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తిచేయాలని సీపీకి సూచించింది.

## మహిళా ఎమ్మెల్యే పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటు : హరీశ్‌రావు

హైదరాబాద్: మొట్టమొదటి మహిళా హోం మంత్రి, సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు.ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.



## జిల్లాలో జరిగే నేరాలపై దృష్టి సారించాలి డీజీపి జితేందర్

* జిల్లాలో జరిగే నేరాలపై దృష్టి సారించాలి
* ఇంటర్నల్ కో ఆర్డీనేషన్ విధానాన్ని అలవరుచుకోవాలి
* హాఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ లో సూచనలు చేసిన డీజీపి జితేందర్



తెలంగాణ బ్యూరో : జిల్లాల పరిధిలో జరిగే నేరాలపై పోలీసు అధికారులు సమీక్షించాలని , ఛార్జ్ షీట్లను సకాలంలో దాఖలు చేయడం, ఇంటర్నల్ కో ఆర్డీనేషన్ విధానాన్ని అలవారుచుకొవలని డీజీపీ జితేందర్ పోలీసు అధికారలకు సూచించారు. ఏడీజీ సీఐడి చారుసిన్హా నేతృత్వంలో డీజీపీ కార్యాలయంలో హాఫ్ ఇయర్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో అధికారుల, సిబ్బంది పనితీరు, నేరాల రేటు విశ్లేషణ, శిక్ష విధించే రేట్లను పెంచడం వంటి విషయాల పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆర్థిక నేరాలు, వ్యవస్థీకృత నేరాలపై దృష్టి పెట్టడానికి, విజిబుల్ పోలీసింగ్‌ను మెరుగుపరచడానికి , ప్రజా భద్రత పై నిఘా ఉంచాలని అన్ని యూనిట్ అధికారులను డీజీపీ ఆదేశించారు. మహిళలు, పిల్లల భద్రత, షీ టీమ్‌లు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ , భరోసా కేంద్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమీక్షలో నేరాల ధోరణులు, శాంతిభద్రతల పరిస్థితులు, ప్రధాన కేసుల దర్యాప్తులో పురోగతి, ఆస్తి నేరాలు, మహిళలు, పిల్లలపై జరిగిన నేరాలకు సంబంధించిన నివేదికలను ఏడీజీ సీఐడీ, డీజీపీకి అందజేశారు. ఈ సమావేశంలో సైబర్ సెక్యూరిటి బ్యూరో డీజీ శిఖా గోయల్ ఏడీజీ ఎల్ఓ మహేష్ భగవత్, ఏడీజీ పర్స్ అనిల్ కుమార్, ఐజీ పీ అండ్ ఎల్ఎం. రమేష్, మల్టీ జోన్ -1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రేంజ్ డీఐజీ తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, రాచకొండ సీపీ సుధీర్ బాబు, రాష్ట్రవ్యాప్తంగా ఎస్పీలు పాల్గొన్నారు.

### దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద

## కొనసాగుతున్న, తెలంగాణ కాంగ్రెస్ మహాధర్నా

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కొనసాగుతోంది. తెలంగాణలో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతికి పంపిన బిల్లులకు వెంటనే ఆమోదం తెలపాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ మహాధర్నా చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొంటారు. ఇండియా కూటమిలో భాగంగా



ఉన్న డీఎంకే, వామపక్షాలు, శివసేన యూబీటీ, ఎన్సీపీ(ఎస్పీ), ఆర్‌జేడీ, సమాజ్‌వాదీ తదితర పార్టీల నాయకులు హాజరై సంఘీభావం ప్రకటించనున్నట్లు సమాచారం.

* **తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటాం: ఎంపీ కనిమొళి**

బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటామని ఎంపీ కనిమొళి తెలిపారు. "తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. న్యాయానికి ఎలాంటి పరిమితులు విధించవద్దు. రిజర్వేషన్లకు 50శాతం పరిమితి ఉండాలని ఎవరూ చెప్పలేరు" అని కనిమొళి అన్నారు.

## బీసీ బిడ్డలంటే అడుక్కోవాలా? : విజయశాంతి

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నట్టే 42 శాతం బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతామని ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ల కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నామని, అదే మన ఆరాటం అని వ్యాఖ్యానించారు. ఇలా పోరాటం చేయడం రెండోసారి అని చెప్పారు. భారతదేశంలోని జనాభాలో అత్యధికంగా ఉన్నది బీసీ బిడ్డలే అని అన్నారు. అలాంటి బీసీ బిడ్డలు నడిరోడ్డు మీదకు వచ్చి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతున్నారని బీజేపీకి సిగ్గుందా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీసీ బిడ్డలు అడుక్కోవాలా.. న్యాయం చేయరా అని ప్రశ్నించారు. మా శ్రమను దోచుకుంటారు, మా ఓట్లు దోచుకుంటారు కానీ పార్లమెంటులో బీసీ



బిల్లును ఆమోదించమంటే వెనకడుగు వేస్తారా అని మండిపడ్డారు. అయినా విడిచిపెట్టమని కాంగ్రెస్ ముందడుగు వేసిందని విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నామని అయినా రాష్ట్రాన్ని సాధించామని, బీసీ రిజర్వేషన్లు కూడా అదే విధంగా సాధిస్తామని స్పష్టం చేశారు.

## దోస్త్2025 స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి

తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ 202526 విద్యా సంవత్సరానికి స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 54,048 మంది విద్యార్థులు సీట్లు పొందినట్లు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, కాలేజీ విద్యా శాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మొత్తం సీట్లు పొందిన అభ్యర్థుల సంఖ్య 54,048 కాగా, మొదట ప్రాధాన్యత ఆప్షన్ల ద్వారా 44,889 మంది విద్యార్థులు సీట్లు పొందారు. రెండవ లేదా ఇతర ప్రాధాన్యతలతో సీట్లు పొందినవారు9,159 మంది, తక్కువ వెబ్ ఆప్షన్లు ఇచ్చినందున సీట్లు లభించని అభ్యర్థులు 3,290 మంది ఉన్నారు. స్పెషల్ ఫేజ్ లో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన అభ్యర్థుల మొత్తం సంఖ్య 57,338.




* **ఆగస్టు 6 నుండి 8 వరకు రిపోర్టింగ్‌కు అవకాశం:**

సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్ట్ 6 నుండి 8 మధ్య ఆన్లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ప్రభుత్వం లేదా విశ్వవిద్యాలయ కళాశాలల్లో సీట్లు పొందినవారు, ఈపాస్ ఫీజు రీయింబర్స్మెంట్ అర్హత ఉన్నవారు రూ.500 లేదా రూ.1000 చెల్లించాల్సిన అవసరం లేదు. సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసినవారికి ఓటీపీ ఆధారంగా పూర్తి స్థాయి ధృవీకరణ జరుగుతుంది. అభ్యర్థులు కాలేజీలకు ఆగస్టు 6 నుండి 8 మధ్యలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలి, లేనిచో వారికి కేటాయించిన సీటు రద్దు అవుతుంది.

**ఫ్యాకల్టీ వారీగా సీట్ల కేటాయింపు:**

**కామర్స్: 22,328**
**ఫిజికల్ సైన్సెస్: 12,211**
**లైఫ్ సైన్సెస్: 10,435**
**ఆర్ట్స్ : 8,979**
**ఇతర కోర్సులు: 95**

## ప్లాస్టిక్ నిషేధంపై జీహెచ్‌ఎంసీ కీలక నిర్ణయం

మానవాళికే ప్రమాదకరంగా మారిన సింగిల్ ప్లాస్టిక్ నిషేధించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. జూలై 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా 19 ఎంపిక చేసిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, పంపిణీ, నిల్వ, అమ్మకం, వాడకాన్ని భారతదేశం నిషేధించిన విషయం తెలిసిందే. ప్లాస్టిక్ విచ్ఛిన్నం కావడానికి శతాబ్దాలు పడుతుంది.సరిగ్గా నిర్వహించకపోతే, సముద్ర, మంచినీరు, భూసంబంధమైన




వాతావరణాలను కలుషితం చేస్తుందని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి లక్ష రూపాయల నుండి ఐదు లక్షల వరకు జరిమానా విధించబడుతుందని ప్రకటించింది. అయినా ఎక్కడా అమలుకావడంలేదు. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్‌ఎంసీ) పరిధిలో అమలుకు నోచుకోవడంలేదు. అయితే దీనికి చెక్ పెట్టేందుకు కమిషనర్ ఆర్వీ.కర్ణన్ నడుంబిగించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడానికి ఏకంగా జీహెచ్‌ఎంసీ చట్టాన్ని సవరించాలని నిర్ణయించారు.

**అటకెక్కిన ఉత్తర్వులు...**

ప్లాస్టిక్ నిషేధించడానికి జారీచేసిన ఉత్తర్వులను అటకెక్కించారు. 2007లో 20మైక్రాన్ల కంటే తక్కువగా ప్లాస్టిక్ అమ్మితే రూ.5వేలు, వినియోగించే వాళ్లకు రూ.500 జరిమాన విధించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ ఆదేశాలు జారీచేశారు. 2011లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, స్టోరేజ్ చేయడానికి, ప్యాకింగ్ చేయడానికి వినియోగించకూడదని, 40మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ బ్యాగులను తయారు చేయకూడదని, ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ బ్యాగులను ఉచితంగా ఇవ్వకూడదని జీహెచ్‌ఎంసీ ఆదేశాలు జారీచేసింది. 2016లో ప్లాస్టిక్ తయారీ పరిశ్రమ యూనిట్లకు హెచ్చరికలు జారీ చేశారు. ప్లాస్టిక్ తయారు చేస్తూ మొదటి సారి పట్టుబడితే రూ.10వేలు, రెండో సారి రూ.25వేలు, మూడోసారి పట్టుబడితే ఏకంగా యూనిట్ మూసేయాలని నిర్ణయించారు. దీంతోపాటు 2016 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్స్ ప్రకారం ప్లాస్టిక్ తయారు చేసిన సంస్థనే దాన్ని రీసైకిల్ చేసే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ఆదేశాలు జారీచేశారు. ఇవేవి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించలేకపోయాయి. 2017లో జీఓఎంఎస్ నెం.27 ప్రకారం జీహెచ్‌ఎంసీపై పీసీబీ 25వేల పెనాల్టీ కూడా వేసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### 166 పాయింట్లు పడిపోయిన సెన్సెక్స్..!



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్‌లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాలకు అనుగుణంగా కీలక వడ్డీ రేట్లను యథావిధిగా కొనసాగించింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం 80,694.98 ఫ్లాట్‌గా మొదలైంది. ఇంట్రాడేలో 80,834.43 పాయింట్ల గరిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,448.82 పాయింట్లకు పడిపోయింది.

చివరకు 166.26 పతనమై.. 80,543.99 వద్ద ముగిసింది. నిఫ్టీ 75.35 పాయింట్లు తగ్గి 24,574.20 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం తగ్గాయి. నిఫ్టీలో విప్రో, సన్ ఫార్మా, జియో ఫైనాన్షియల్, ఇండస్ఇండ్ బ్యాంక్, టెక్ మహీంద్రా అత్యధికంగా నష్టపోగా.. ఏషియన్ పేయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, అదానీ పోర్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ (0.6 శాతం) మినహా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మీడియా, రియాల్టీ, ఫార్మా, ఎఫ్ఎంసీజీ ఒకటి నుంచి 2శాతం తగ్గాయి. ఇతర రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితమేనా..?




**న్యూఢిల్లీ:** యూపీఐ సర్వీసులు ఎప్పటికీ ఉచితంగానే అందుబాటులో ఉంటాయా? అన్న ప్రశ్నకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఎంపీసీ నిర్ణయాల ప్రకటన తర్వాత ఆయన మీడియాతో ఆయన మాట్లాడారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థను నడిపేందుకు అయ్యే ఖర్చును కాలక్రమేణా ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. యూపీఐ సర్వీస్‌లు ఎప్పుడూ ఉచితంగానే అందుబాటులో ఉంటాయన్న విషయం తాను చెప్పలేనన్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన ఖర్చులు ఉన్నాయని.. ఖర్చును ఎవరైనా భరించాల్సి ఉంటుందన్నారు. ఎవరు చెల్లిస్తారనేది ముఖ్యమని.. కానీ ఎవరు చెల్లిస్తున్నారనే ముఖ్యం కాదన్నారు. ఈ మోడల్ స్థిరత్వం, సమష్టిగా, వ్యక్తిగతంగా ఆపరేషన్ కోసం చెల్లింపులు ముఖ్యమన్నారు. యూపీఐ వ్యవస్థపై విధిస్తున్న చార్జీలపై నివేదికల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆగస్టు ఒకటి నుంచి యూపీఐ చెల్లింపుల కోసం అగ్రిగేటర్ల నుంచి అధికారికంగా చార్జీలు వసూలు చేస్తున్న దేశంలోనే తొలి బ్యాంక్‌కుగా ఐసీఐసీఐ నిలుస్తుందని పలు నివేదిక పేర్కొన్నారు. అయితే, ఈ విషయంలో బ్యాంక్ అధికారికంగా సమాచారం ఇవ్వలేదు. జూన్ చివరలో కొత్త ఫీజుల నిర్మాణంపై ఐసీఐసీఐ బ్యాంక్ అగ్రిగేటర్లకు సమాచారం ఇచ్చిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఎస్క్రో ఖాతాలను నిర్వహిస్తున్న చెల్లింపు అగ్రిగేటర్ల నుంచి బ్యాంకు 2 బేసిస్ పాయింట్లు (రూ. 100 లావాదేవీకి 2 పైసలు) ఛార్జీగా వసూలు చేస్తోందని సమాచారం. గరిష్ట పరిమితి లావాదేవీకి రూ.6గా నిర్ణయించారు. అదే సమయంలో నాన్-ఎస్క్రో ఖాతాలను నిర్వహిస్తున్న చెల్లింపు అగ్రిగేటర్ల నుంచి 4 బేసిస్ పాయింట్లు, గరిష్టంగా రూ.10 వసూలు చేయనున్నారు. అయితే, ఐసీఐసీఐ బ్యాంక్ మర్చంట్ అకౌంట్ నుంచి జరిగే లావాదేవీలపై ఎలాంటి చార్జీలు విధించడం లేదని నివేదికలున్నాయి. ప్రస్తుతం ఖాతాదారులు, వ్యాపారులకు ఎలాంటి ఛార్జీలు విధించడం లేదు. అయితే, జులై ప్రారంభంలో జరిగిన బీఎఫ్ఎస్ఐ సమ్మిట్ సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఫ్రీ యూపీఐ సేవలు చాలాకాలంగా నిలకడగా ఉన్నాయన్నారు.

ఇది కీలకమైన మౌలిక సదుపాయాలని.. ఈ సర్వీస్ ఉచితంగా అందుబాటులో ఉండాలని ప్రభుత్వం కోరుకుంటోందని.. సిబ్సిడీ ఉస్తుందన్నారు. డిజిటల్ చెల్లింపులపై మాట్లాడుతూ తన దృష్టిలో మంచి ఫలితాలు చూపించిందని ఆయన పేర్కొన్నారు. ఆర్‌బీఐ డేటా ప్రకారం.. జూన్‌లో 18.4 బిలియన్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. వార్షిక ప్రాతిపదికన 32శాతం వృద్ధిని నమోదు చేసింది. యూపీఐ, ఇతర చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉండడం సురక్షితమైంది.. స్థిరమైందని.. ఎవరైనా ఖర్చులు భరిస్తేనే స్థిరంగా ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. ప్రభుత్వమైనా.. మరెవరైనా అది కీలకం కాదని.. కీలకమైన విషయం సర్వీసుల ఖర్చును సమష్టిగా లేదంటే వినియోగదారుల తరఫున చెల్లించాలన్నారు. ప్రస్తుత వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వం నుంచి సబ్సిడీపై ఆధారపడి ఉందని ఆర్‌బీఐ గవర్నర్ అంగీకరించారు. ఇంత పెద్ద ఎత్తున లావాదేవీలకు బ్యాంకులు, ఇతర వాటాదారులపై ప్రత్యక్ష ఖర్చు భారం లేదన్నారు.

## వడ్డీరేట్లు యథాతథం..

### ఆర్బీఐ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. 2025లో ఇప్పటికే వడ్డీరేట్లపై ట్రిబుల్ బొనాంజా ప్రకటించిన ఆర్బీఐ, ఈసారి మాత్రం ఆచితూచి వ్యవహరించింది. ద్రవ్య విధానంలో 'న్యూట్రల్' వైఖరి కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు 6.5శాతంగా నమోదవ్వొచ్చని పేర్కొన్నారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది.

# సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

### ఐసీసీ ర్యాంకింగ్స్ విడుదల



సిరాజ్‌కు అత్యుత్తమ ర్యాంకు..

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఓవల్‌లో జరిగిన చివరి ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ కారణంగానే టీమిండియా ఆరు పరుగుల తేడాతో గెలవగలిగింది. దాంతో భారత్ సిరీస్‌ను 2-2 సమం చేయగలిగింది. ఐదో టెస్ట్ మ్యాచ్ చివరి రోజున మ్యాచ్, సిరీస్‌ను గెలవడానికి ఇంగ్లాండ్‌కు 35 పరుగులు అవసరం కాగా.. సిరీస్‌ను సమం చేయడానికి భారత్‌కు నాలుగు వికెట్లు అవసరం. ఐదోరోజు సిరాజ్ మూడు వికెట్లు కూల్చి భారత్‌కు విజయాన్ని కట్టబెట్టాడు. సిరాజ్ 12 ర్యాంకులు మెరుగుపరుచుకొని 15వ స్థానానికి చేరుకున్నాడు. హైదరాబాదీ బౌలర్‌కు ఇదే కెరియర్‌లో అత్యుత్తమ ర్యాంకు. ఇంతకు ముందు ఈ ఏడాది జనవరిలో 16వ ర్యాంక్ వరకు చేరాడు. వర్క్ మేనేజ్‌మెంట్ నేపథ్యంలో బుమ్రాకు విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే.



ఈ సిరీస్‌లో మూడు మ్యాచులు ఆడిన జస్ప్రీత్ బుమ్రా 889 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రసిద్ధ్ కృష్ణ సైతం అత్యుత్తమంగా 59వ ర్యాంక్‌కు చేరుకుదున్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌లో సెంచరీ సాధించి తిరిగి టాప్-5లో చోటు దక్కించుకున్నాడు. యశస్వి మూడు స్థానాలు మెరుగుపరుచుకుని 5వ స్థానానికి చేరుకున్నాడు. టాప్-10లో ఉన్న మరో బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ ఒక స్థానం దిగజారి 8వ ప్లేస్‌కు చేరుకున్నాడు. గాయం కారణంగా పంత్‌కు దూరమైన విషయం తెలిసిందే. దాంతో ఓవల్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మన్ జో రూట్ అద్భుత బ్యాటింగ్ చేయగా.. ప్రస్తుతం బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. సెంచరీ హీరో హ్యారీ బ్రూక్ రెండో స్థానానికి చేరుకున్నాడు. బౌలర్లలో ఇంగ్లాండ్‌కు చెందిన ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్, జోష్ టంగ్ సైతం కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంకింగ్స్‌కు చేరుకున్నారు. అట్కిన్సన్ తొలిసారిగా టాప్ 10లోకి ప్రవేశించగా.. టంగ్ 14 స్థానాలు మెరుగుపడి 46వ స్థానానికి చేరాడు.

## ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

### ముఖ్యమైన సిరీస్‌లలో మాత్రమే ఆడించాలి

### భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్



**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్ధం చేయాలని అశ్విన్ సూచించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఆకాశ్ దీప్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా ఆడారని, అలాంటి వాళ్లను ప్రోత్సహించాలని, అర్షదీప్ సింగ్ లాంటి యువ బౌలర్లను సిద్ధం చేయాలని తెలిపాడు. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2 తో డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే.

## శుభమన్ గిల్‌కు ఐసీసీ అరుదైన గౌరవం



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచిన గిల్, ఇప్పుడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఇది అతనికి నాలుగోసారి ఈ అవార్డు గెలుచుకునే అవకాశం వచ్చింది. జూలై 2025కు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు ఆటగాళ్లు నామినేట్ అయ్యారు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ ఉన్నారు. జూలై నెలలో శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 94.50 సగటుతో ఏకంగా 567 పరుగులు చేశాడు. ఇందులో బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంతేకాకుండా, నాలుగో టెస్టులో 103 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ ఇప్పటికే మూడు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025) ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇప్పుడు నాలుగోసారి ఈ అవార్డును అందుకోవాలని ఆశిస్తున్నాడు. సౌతాఫ్రికాకు చెందిన ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల్లో అతను 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు, రెండో టెస్టులో కెప్టెన్‌గా 367 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో టెస్ట్ క్రికెట్‌లో సౌతాఫ్రికా తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించి 7 వికెట్లు పడగొట్టాడు. అతని అద్భుతమైన ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా ఈ అవార్డుకు నామినేట్ అయ్యాడు. జూలైలో భారత్‌తో ఆడిన మూడు టెస్టుల్లో స్టోక్స్ 50.20 సగటుతో 251 పరుగులు చేసి, 26.33 సగటుతో 12 వికెట్లు తీశాడు. లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ ముగ్గురిలో ఎవరు ఈ నెల అవార్డును గెలుచుకుంటారో చూడాలి.

## సెలెక్టర్లకు సవాల్‌గా జట్టు ఎంపిక..!

### సెప్టెంబర్‌లో ఆసియా కప్..

### ఆ ముగ్గురికి ఛాన్స్ వచ్చేనా..?

**న్యూఢిల్లీ:** భారత జట్టు ఇంగ్లండ్ పర్యటన ముగిసింది. ప్లేయర్స్ అంతా స్వదేశానికి తిరిగి వస్తున్నారు. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోన టీమిండియా అద్భుతంగా రాణించింది. ఇకపై భారత జట్టు ఆసియా కప్‌కు సన్నద్ధం కానున్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ మొదలు కానున్నది. ఈ సారి ఈ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఆసియా కప్ జట్టును ఎంపిక చేసేందుకు సెలక్షన్ కమిటీకి పెద్ద సవాల్‌గా మారింది. టీ20 జట్టు ఇటీవల కాలంలో నిలకడగా రాణిస్తూ వచ్చిన విషయం తెలిసిందే. ఈ నెల మూడోవారం వరకు ఆసియా కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటిస్తుందని భావిస్తున్నారు. జట్టులో చోటు కోసం యశస్వి జైస్వాల్, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ పోటీలో ఉన్నారు.

సెప్టెంబర్ 28న జరిగే టీ20 టోర్నీలోని ఫైనల్‌కు భారత్ అర్హత సాధిస్తే.. కొద్దిరోజులకే వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగే టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లో భారత్ వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఐపీఎల్ చివరి సీజన్‌లో యశస్వి మంచి ఫామ్‌లో కనిపించాయి. 160 స్ట్రయిక్ రేట్‌తో 559 పరుగులు చేశాడు. గిల్ 15 మ్యాచుల్లో 155 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 650 పరుగులు చేరశాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుతో శుభ్‌మన్ గిల్‌తో ఓపెనింగ్‌కు దిగే సాయి సుదర్శన్ సైతం 156 స్ట్రయిక్ రేట్‌తో 759 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను దక్కించుకున్నాడు. ఈ ముగ్గురికి టీ20 జట్టులో చోటు



కల్పిస్తారా? లేదా ఉన్నది చూడాల్సిందే. ఆసియా కప్‌లో ఆడే ప్లేయర్స్ అంతా ఫైనల్ వరకు 21 రోజులు అందుబాటులో ఉండాల్సి ఉంటుంది.

ఆసియా కప్ కోసం 17 మంది సభ్యులతో జట్టును ఎంపిక చేయనుండగా.. ప్రస్తుతం ఉన్న ఆప్షన్స్‌ను సెలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలించన్నట్లు బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపింది. ఆసియా కప్ యూఏఈలో ఆసియా కప్ జరుగనున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్‌ని బట్టి చూస్తే యశస్వి, గిల్, సాయి సుదర్శన్ టాప్ ఆర్డర్‌లో కీలక ఆటగాళ్లు అయ్యే అవకాశం ఉంది. సాయి సుదర్శన్ టీ20ల్లో అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. అయితే, టీమిండియాకు బౌలింగ్ విభాగంలో ఇబ్బందికరంగా మారింది. కీలక టోర్నీకి ఫాస్ట్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌ను ఎంపిక చేస్తారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆసియా కప్ తర్వాత వెంటనే వెస్టిండిస్‌తో సిరీస్ నేపథ్యంలో వీరి విషయంలో సెలెక్టర్లు జాగ్రత్తలు తీసుకునే అవకాశాలున్నాయి. అదే సమయంలో సెలక్షన్ కమిటీ సమావేశానికి ముందు ఫిట్‌నెస్‌ను సైతం అంచనా వేయాలని భావిస్తున్నట్లు సమాచారం.




# వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండా పోయిన హీరోయిన్

**టాకీస్:** ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది. సినిమాల్లో బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను పలకరిస్తుంది రకుల్. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలను వదిలింది ఈ వయ్యారి భామ.

## MOVIE TIME

### 'రక్తదానం' అనగానే నేను గుర్తుకు రావడం

# పూర్వజన్మ సుకృతం: చిరంజీవి

**రాజకీయాలకు దూరంగా ఉంటున్నాన్న మెగాస్టార్**

**సోషల్ మీడియాలో విమర్శలకు తాను చేసిన మంచి పనులే జవాబని వ్యాఖ్య**

**తనలాగా మంచి చేసే తమ్ముళ్లకు సాయంగా ఉంటానని హామీ..**



**టాకీస్:** "రక్తదానం అనగానే నేను గుర్తొస్తున్నానంటే అది నా పూర్వజన్మ సుకృతం" అని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. ఫీనిక్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో మాట్లాడుతూ చిరంజీవి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో తేజ సజ్జాతో కలిసి చిరంజీవి పాల్గొన్నారు. రక్తదానం గొప్పతనాన్ని వివరిస్తూ ఓ జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివాకే బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చిందని గుర్తుచేసుకున్నారు. ఆ జర్నలిస్ట్ కు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు. బ్లడ్ డొనేషన్ క్యాంపుకు హాజరైన వారికి, రక్తదానం చేసిన వారికి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.

**రాజకీయాలకు దూరంగా ఉంటున్నా..**

కొంతకాలంగా తాను రాజకీయాలకు దూరంగా ఉంటున్నానని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. అయితే, ఇటీవల ఓ రాజకీయ నాయకుడు తనను అకారణంగా దూషించారని చెప్పారు. ఆ తర్వాత సదరు నాయకుడు ఓ ప్రాంతానికి వెళితే.. అక్కడ ఓ మహిళ ఆయనకు ఎదురు తిరిగిందని చెప్పారు. చిరంజీవిని ఎందుకు దూషించావంటూ ఆయనను నిలదీసింది. ఈ సందర్భంగా సదరు మహిళ భావోద్వేగానికి గురైందని చిరంజీవి తెలిపారు. ఆ వీడియో తనదాకా రావడంతో సదరు మహిళ ఎవరు.. ఎందుకు అంతగా భావోద్వేగానికి గురైందని ఆరా తీసినట్టు పేర్కొన్నారు. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని, అందుకే తానంటే ఆమెకు గౌరవమని తెలిసిందని, ఆమె మాటలు విన్నాక తన హృదయం ఉప్పొంగిందని చిరంజీవి తెలిపారు.

సోషల్ మీడియాలో ట్రోల్స్ పై.. సోషల్ మీడియాలో విమర్శలపై ఎందుకు స్పందించరంటూ చాలామంది తనను అడుగుతుంటారని చిరంజీవి చెప్పారు. ఆ విమర్శలు, ట్రోల్స్ పై తాను స్పందించాల్సిన అవసరం లేదని, తాను చేసిన మంచి పనులే మాట్లాడతాయని వివరించారు. 'నేను చేసిన మంచి పనులు, నా అభిమానుల ప్రేమానురాగాలే నాకు రక్షణ కవచాలు' అని అన్నారు. "మనల్ని ఎవరైనా మాటలంటే మనం చేసిన మంచే సమాధానం చెబుతుంది. అందుకే నేను ఎప్పుడూ దేనికీ స్పందించను. నాలాగా మంచి చేసే నా తమ్ముళ్లకు సాయంగా ఉంటాను. ఇతర దేశాల్లో ఉన్న అభిమానులు కూడా నా మాటను స్ఫూర్తిగా తీసుకుని రక్తదానం చేస్తున్నారు. వాళ్లందరికీ అభినందనలు" అని చిరంజీవి పేర్కొన్నారు.

# చీరకట్టులో కవ్విస్తున్న నిత్యా శ్రీ..



మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫోటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని

**టాకీస్:** కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్టలు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫోటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

### అంచనాలు పెంచుతున్న

# మంచు మనోజ్ సినిమా టైటిల్




**టాకీస్:** టాలీవుడ్ రాకింగ్ స్టార్ మంచు మనోజ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నేటికి ఆయనకి 21 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మంచి విజయాలతో పాటు ఎన్నో ఒడిదుడుకులను కూడా ఎదుర్కొన్నారు. చాలా కాలంగా సినిమాలకి దూరంగా ఉన్న మనోజ్ ఇటీవల భైరవం అనే చిత్రంతో పలకరించాడు. మల్టీ స్టారర్ చిత్రంగా ఈ మూవీ అలరించింది. ఇక ఇప్పుడు మళ్లీ ఒక పవర్‌ఫుల్ సినిమాతో రెడీ అయ్యారు. తాజాగా "డేవిడ్ రెడ్డి" అనే టైటిల్‌తో మనోజ్ 21వ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని దర్శకుడు హనుమ రెడ్డి యక్కంటి డైరెక్ట్ చేయగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. విడుదలైన టైటిల్ పోస్టర్, మేకర్స్ విడుదల చేసిన సమాచారం ఈ ప్రాజెక్టుపై భారీగా ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కథ 1897 నుంచి 1922 మధ్యకాలాన్ని ఆధారంగా చేసుకుని రూపొందుతుంది. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొంటూ, కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడి కథగా ఇది తెరకెక్కుతోంది. మనోజ్ ఈ సినిమాలో ఇప్పటివరకు కనిపించని లుక్‌లో, ఒక విప్లవవాది పాత్రలో కనిపించనున్నారు. "మద్రాస్ ప్రెసిడెన్సీలో జన్మించాడు. ఢిల్లీలో పెరిగాడు. ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించాడు అనే స్టేట్మెంట్‌తో రివీల్ చేసిన టైటిల్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇటీవల భైరవం సినిమాలో తన యాక్టింగ్ స్కిల్స్‌తో ప్రశంసలు అందుకున్న మనోజ్, ఇప్పుడు మిరాయ్ అనే చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు. అలాగే "డేవిడ్ రెడ్డి"లో మరింత పవర్‌ఫుల్‌గా కనిపించబోతున్నారు. సినిమా కేవలం యాక్షన్ డ్రామా కాదు, ఒక చారిత్రక నేపథ్యంతో కూడిన భావోద్వేగాలు, తాత్వికత కలగలిసిన హై ఓక్టేన్ డ్రామాగా రూపొందుతోంద ని తెలుస్తోంది.టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మనోజ్ 21 సంవత్సరాల జర్నీని బ్యాంగ్‌తో సెలబ్రేట్ చేస్తున్నారు. ఈసారి, ఒక నిర్భయ తిరుగుబాటు దారుడిగా వస్తున్నారు. 21 టైటిల్ 'డేవిడ్ రెడ్డి'. ఇది 1897..1922 నేపథ్యంలో సాగే తీవ్రమైన చారిత్రక యాక్షన్ డ్రామా" అని చిత్రబృందం తెలిపింది. తాజాగా రిలీజ్ అయిన పోస్టర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తోంది. మనోజ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచే అవకాశం ఉన్న ఈ చిత్రంపై అభిమానులు భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. మరి ఈ సినిమా మనోజ్‌కి కంబ్యాక్ హిట్ ఇస్తుందా? అసలు "డేవిడ్ రెడ్డి" అనే పాత్రలో మనోజ్ ఎలా కనిపిస్తారు? అనేది తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.

# ఈడీ విచారణకు హాజరైన విజయ్‌దేవరకొండ

**టాకీస్:** అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని నటుడు ప్రకాశ్ రాజ్‌తో పాటు పలువురు నటులకు ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో గత నెల 30న ప్రకాశ్ రాజ్ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో ఉన్న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే నేడు విచారణకు రావాలని విజయ్‌కి నోటీసులు జారీ చేయగా.. తాజాగా అతడు ఈడీ ముందు విచారణకు హాజరయ్యాడు. తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు పలువురు సినీ సెలబ్రిటీలపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా పెద్ద ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్‌ల ప్రచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో ఇప్పటికే హీరోలు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండతో పాటు రానా దగ్గుబాటి, నటి మంచు లక్ష్మి వంటి వారికి కూడా ఈడీ నోటీసులు పంపింది. రానా దగ్గుబాటి ఇప్పటికే విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. సినిమా షూటింగ్‌లు ఉండడంతో విచారణకు మరికొంత సమయం కోరాడు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.